ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
11-01-2025
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# ఇండియా కూటమి రద్దేనా

✍ **జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 10:**

భారత కూటమిలో వచ్చిన బీటలు ఇప్పుడిప్పుడే బయటపడ్డాయి. ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ తర్వాత, ఇప్పుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు లేవనెత్తారు. ఇందులో ఎజెండా లేదా నాయకత్వం లేదని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమి సభ్యులందరినీ సమావేశానికి పిలవాలని ఆయన అన్నారు. ఈ కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితమైతే దానిని త్వరలో ముగించాలన్నారు. కానీ అది అసెంబ్లీ ఎన్నికలు కూడా అయితే, మనం కలిసి కూర్చుని కలిసి పనిచేయాల్సి ఉంటుందని అబ్దుల్లా ఇక్కడ విలేకరులతో అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇండియా బ్లాక్‌లో చీలిక తెరపైకి వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి సహా అనేక పార్టీలు కాంగ్రెస్‌ను దాటవేసి ఆప్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇండియా బ్లాక్ లోక్‌సభ ఎన్నికలకు మాత్రమే అని ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తనకు గుర్తున్నంత వరకు దానికి ఎటువంటి కాలపరిమితి నిర్ణయించబడలేదని నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు అన్నారు. సమస్య ఏమిటంటే ఇండియా బ్లాక్ సమావేశాన్ని పిలవలేదు.ప్రధాన నాయకత్వం, పార్టీ లేదా భవిష్యత్తు వ్యూహం (ఇండియా బ్లాక్‌లో) ఎజెండా గురించి స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. పొత్తు కొనసాగుతుందా లేదా అనేది కూడా స్పష్టంగా లేదు. బహుశా ఢిల్లీ ఎన్నికల తర్వాత,

...మిగతాది 2 లో

# మీ సోదరుడిని నియంత్రించండి

- సీఎం రేవంత్ రెడ్డికి ఎన్వీ సుభాష్ హెచ్చరిక

✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 10 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ప్రోటోకాల్‌ను కాలరాస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడటాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్ ఖండించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు అనుముల తిరుపతి రెడ్డిని నియంత్రించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తిరుపతి రెడ్డి, ఏ అధికారిక హోదా లేకున్నా, ప్రభుత్వ కార్యక్రమాల్లో అనధికారికంగా

...మిగతాది 2 లో





# ఆదివాసీలపై వరాల జల్లు

- అధికారికంగా కొమురం భీం జయంతి.. వర్ధంతి
- ఆదివాసీలపై పెట్టిన ఉద్యమ కేసులు ఎత్తివేస్తాం...
- ఆదివాసీ విద్యార్థులకు వంద శాతం ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు
- ప్రతి నాలుగు నెలలకోసారి నాయకులతో సమావేశం
- ఆదివాసీ సంఘాలు, నాయకులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోండీ భాషలో బోధనపై సమగ్ర నివేదికకు ఆదేశం
- సాగుకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు

✍ **జయభేరి, హైదరాబాద్:**

ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి.. వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు. ఏడాదికి మూడు సార్లు జరిగే సమావేశాల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, రాబోయే కాలంలో పరిష్కరించుకోవాల్సిన అంశాలపై చర్చిస్తామని ఆదివాసీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని... ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగవద్దని సీఎం సూచించారు. ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదయితే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం తెలిపారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని.. ఈవిషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

...మిగతాది 2 లో

# నిర్మాణరంగాల్లో రాష్ట్రాన్ని నిలబెడతాం

- అందుకోసమే ఉచిత ఇసుక పాలసీ
- రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి
- గత ప్రభుత్వంలో నిర్మాణరంగం అడ్రస్ లేదు
- గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన సీఎం

✍ **జయభేరి, గుంటూరు :**

బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో ఏర్పాటు చేసిన నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. అనంతరం బిల్డర్లను ఉద్దేశించి మాట్లాడారు.



ఏడు నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం. ప్రజలు మమ్మల్ని నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్, 53 శాతం ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం. గత ఐదేళ్లు ఎటు చూసినా అంధకారం విధ్వసమే కనబడింది. ఇప్పటికీ సమస్యలు ఉన్నాయి.

...మిగతాది 2 లో

# టీటీడీ క్షమాపణలు చెప్పాల్సిందే..



✍ **జయభేరి, కాకినాడ, జనవరి 10 :**

తిరుమల తొక్కిసలాట ఘటనపై కచ్చితంగా టీటీడీ పాలక మండలి క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. పిఠాపురంలో పర్యటిస్తున్న పవన్ కల్యాణ్ అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. తొక్కిసలాట ఘటనపై తాను క్షమాపణ చెప్పానని... అధికారులకు ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. అదే టైంలో టీటీడీ ఛైర్మన్, ఈవో కూడా సారీ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల సంక్రాంతి సంబరాలు కూడా జరుపుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోయారు. అంతకు ముందు పిఠాపురంలోని కుమారపురంలో మినీ గోకులాన్ని పవన్ కల్యాణ్ ప్రాంభించారు. శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ.1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆదివాసీలపై వరాల జల్లు

తాను పీసీసీ అధ్యక్షునిగా అయిన తర్వాత తొలి సమావేశం ఇంద్రవెల్లిలోనే పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ నాయకులకు గుర్తు చేశారు. నాటి సమావేశంలో తన దృష్టికి వచ్చిన ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు. రాజకీయాలపరంగా ఆదివాసీలకు అన్యాయం చోటుచేసుకుండా చూస్తున్నామని, సీతక్కను ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌ఛార్జిగా మంత్రిగా పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు.

## ఇండియా కూటమి రద్దేనా

ఇండియా బ్లాక్ సభ్యులను సమావేశానికి పిలిపించి, అప్పుడు పరిస్థితి స్పష్టమవుతుందని అబ్దుల్లా అన్నారు. వచ్చే నెలలో జరగనున్న ఢిల్లీ ఎన్నికలకు ముందు ఆప్ కు పెరుగుతున్న మద్దతు గురించి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, "ఢిల్లీ ఎన్నికలతో మాకు ఎటువంటి సంబంధం లేదు కాబట్టి నేను ఇప్పుడే దాని గురించి ఏమీ చెప్పలేను" అని అబ్దుల్లా అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు బిజెపిని ఎలా బలంగా ఎదుర్కోవాలో నిర్ణయిస్తాయి. గతంలో కూడా ఢిల్లీలో ఆప్ రెండుసార్లు విజయం సాధించిందని అబ్దుల్లా పేర్కొంటూ, "ఈసారి ఢిల్లీ ప్రజలు ఏమి నిర్ణయిస్తారో వేచి చూడాలి" అని అన్నారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా అలయన్స్ ఓటమి తర్వాత, ఇండియా అలయన్స్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం గురించి ప్రశ్న లేవనెత్తుతూ ఇండియా బ్లాక్‌కు నాయకత్వం వహించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ తర్వాతే ఇండియా బ్లాక్ గురించి చర్చ మొదలైంది. ఇండియా కూటమికి బీటలు వారాయి అని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహార సాగుతోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి అని అనుకుంటే తప్పని సరిగా దాని మూసివేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి వ్యూహాలు రచించకపోవడం.. ఒకవేళ అవి రచించినా అమల్లో పెట్టకపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ జనతా నేత తేజస్వి యాదవ్ ఇండియా కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంటు ఎన్నికల వరకే ఇండియా కూటమి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలు తమ అవసరాల దృష్ట్యా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. కలిసి పోటీ చేయాలని సందర్భం వచ్చినప్పుడు.. ఒంటరిగానే ఎన్నికల బరిలో ఉండి.. తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చని పేర్కొన్నారు. తేజస్వి యాదవ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో... జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం." ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇకపై ఆ కూటమి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. ఈ లెక్కన చూస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. ఇవే గనుక మునుముందు కొనసాగితే దేశంలో బలమైన ప్రతిపక్షం అంటూ ఉండదు. మోడీ ఆడుతున్న గేమ్లో ఇండియా కూటమి చిక్కి విలవిలలాడిపోవడం అత్యంత దారుణమని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## నిర్మాణరంగాల్లో నిలబెడతాం

మొన్ననే రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ప్రధాని మోదీ రూ.2.8 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, పెట్టుబడులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బ్రాండ్ ఏపీ ఇమేజ్ తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి.రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే..గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభుత్వం ఇచ్చింది. నరెడ్కో సంస్థ అంచలంచెలుగా ఎదిగింది. రియలెస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జిస్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్లు నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురి చేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు. అందుకే అధికారంలోకి వచ్చాక రద్దు చేసి, యాంటీ ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. 'టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం... అమాయకుల్ని కాపాడతాం. 7 నెలల్లో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి పనులు ప్రారంభిస్తున్నాం. తద్వారా 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తాం. ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశాం. అది పూర్తయితే గుంటూరుఅమరావతి పట్టణాలు కలిసిపోతాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం.ఐటీని అందిపుచ్చుకుని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరు వాసులు ఎక్కువ.అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ఇతర దేశాల్లో మాదిరి రాష్ట్రంలోనూ స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టిస్తాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను గతంలో గుంటూరులో ఏర్పాటు చేశాం. ఇక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వం చేస్తుంది. వాటిని మీరు ముందుకు తీసుకెళ్లాలి. నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదు. వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశాం. రాబోయే రెండు నెల్లలో డ్యాష్ బోర్డు తెస్తాం. మీరు తెచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తాం. నిర్ణీత సమయానికే అనుమతులు ఇస్తాం.ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం. మీరు కూడా ఎక్కడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా ఉండాలి. గతాన్ని మర్చిపోండి. నిర్మాణ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చు. 'దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదు. కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తాం. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అనుమతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను.అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## మీ సోదరుడిని నియంత్రించండి

వ్యవహరిస్తున్నారని, ఈ చర్యలు అధికార దుర్వినియోగాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, కార్పొరేటర్.. ఇలా ఏ అధికారిక హోదా లేకున్నా తిరుపతి రెడ్డి, వికారాబాద్ లో జరిగిన ఒక అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన శంకుస్థాపన సందర్భంగా పోలీసు కాన్వాయ్, స్కూలు పిల్లలతో పరేడ్ నిర్వహించి స్వాగతం పలకడంతో పాటు రాచమర్యాదలు పొందేలా అనధికారికంగా పాల్గొన్న తీరును తప్పుబట్టారు. ఏ అధికారిక హోదా లేకున్నా, ప్రభుత్వ కార్యకలాపాల్లో అనధికారంగా వ్యవహరించటం ఆమోదయోగ్యమా? అని సుభాష్ ప్రశ్నించారు. ఇక తిరుపతి రెడ్డి పక్కనే వికారాబాద్ కలెక్టర్ ఓ బాడీగార్డుగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఇది అధికార దుర్వినియోగానికి పాల్పడటమేనని అన్నారు. గతంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో సోనియా గాంధీ అనధికారికంగా "షాడో పీఎం" గా వ్యవహరించారని సుభాష్ గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వ పాలనలో ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమాల్లో సోనియా గాంధీ జోక్యం చేసుకున్న సంస్కృతినే నేడు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అనుసరిస్తున్నారంటూ మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి వ్యవహారం కేసీఆర్ కుటుంబం యొక్క అహంకార పోకడలకు, అనధికారిక చర్యలనే తలపిస్తోందని సుభాష్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడిని నియంత్రించకపోతే, ప్రజాగ్రహానికి గురవ్వడం ఖాయమని, రాజకీయంగా కేసీఆర్ కుటుంబానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను గౌరవించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సుభాష్ డిమాండ్ చేశారు.

# కొత్త వైరస్ ఉలికి పడుతున్న జనం

- HMPY వైరస్ ఇంతకుముందు ఉందా? ఉంటే ఎందుకు బయటపడలేదు?
- గతంలో కరోనా విషయంలో అంచనాలు ఫెయిల్ అయి నట్టుగా ఈ వైరస్ పై అంచనాలు తలక్రిందులవుతాయా!?
- ప్రపంచంలోనే కలవర పెడుతున్న కొత్త వైరస్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికి ఎలాంటి రక్షణ చర్యలు తీసుకున్నాయి!? అనే మరెన్నో ఆరోగ్యకరమైన విషయాలపై "జయభేరి" సీనియర్ జర్నలిస్ట్ సంధిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర వివరణ..



✍ జయభేరి, హైదరాబాద్ :

HMPY వైరస్ అంటే హ్యూమన్ మెటా వైరస్.. ఇది ఎంతవరకు ప్రమాదకరం అంటే అలా చెప్పలేము. కానీ అంత ప్రమాదము కాదని మాత్రం చెప్పవచ్చు. మరి దీనికి మందు ఉందా అని ప్రశ్న వేసుకుంటే ఇప్పటివరకు అయితే ఎలాంటి వ్యాక్సిన్ కనిపెట్టిన దాఖలాలు లేవు.. గతంలో కరోనా విషయంలో అంత పెద్ద భయపడాల్సిన అవసరం లేదని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాని పర్యవసానంగా ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకుంటే మనందరికీ తెలుసు... అలాగే హ్యూమన్ మెటా వైరస్ ఈ ప్రపంచాన్ని భయపెడుతున్న ఇదేమీ కొత్త వైరస్ కాదు గతంలో 20 సంవత్సరాల క్రితం అన్ని దేశాల్లో ఉంది ఇది పారామిక్స్ మెరీడో జాతికి చెందింది అని శాస్త్రవేత్తలు ఇప్పటికే నిర్ణయించారు. ఇదంతా బాగానే ఉన్నా దీనికి మాత్రం మందు లేదనేది వాస్తవం.. స్వీయ నియంత్రణ ఒక్కటే సరైన మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్న మాట.. 20 సంవత్సరాల నుంచి ప్రపంచ దేశాల్లో ఉన్న హ్యూమన్ మేటర్ వైరస్ ఇప్పుడే ఎందుకు అంత తన ప్రతాపాన్ని చూపిస్తుంది? అంటే ఎక్కువగా ఇలాంటి వైరస్లు శీతల సమయంలోనే ఎక్కువగా ఒకరి నుంచి ఒకరికి అంటుకునే గుణం కలిగి ఉంటుంది కాబట్టి చలికాలంలోనే ఎక్కువగా ఆకులు రాలిచే కాలంలో దీని ప్రతాపం భయంకరంగా ఉంటుంది. ఇక ఈ వైరస్ ప్రభావం జలుబు దగ్గు గొంతు నొప్పి జ్వరం ఎక్కువగా ఉండడం తీవ్రంగా అవుతుండడం దీన్ని వైరస్ గా పరిగణించి వెంటనే డాక్టర్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఇక కరోనా వైరస్ తర్వాత అందరూ ఇది పెద్ద జలుబు దీనివల్ల ప్రాణాలు ఏం పోవు పారాసెటమిల్ టాబ్లెట్ ఒకటి వేసుకుంటే సరిపోతుంది అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చినా రాజకీయ నాయకులు దాని పర్యవసానాన్ని ఎదుర్కొని ఎంతోమంది భయానికి చనిపోవడం జరిగింది. ఆ తర్వాత ఒక వ్యాక్సిన్ కనుగొని దాన్ని మన భారతదేశం మొత్తం అందించిన తర్వాత రెండు సార్లు లాక్ డౌన్ విధించిన తర్వాత కానీ అది నియంత్రణ పరిధిలోకి రాలేదు.. అలాగే ఇప్పుడు హ్యూమన్ మెటల్ వైరస్ ఈ వైరస్ కొత్తది ఏమీ కాకపోయినా దీని ప్రభావం వల్ల శ్వాస కోశ సంబంధిత వ్యాధులు వస్తాయని 2021 లోనే యూరోప్ కనుగొన్న దానికి మందు మాత్రం కనిపె పెట్టలేకపోయింది.**

**నిజంగా హ్యూమన్ మెటా వైరస్ అంతా ప్రమాదకరం కాకపోయినా 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధుల్లో దీని ప్రభావం ఎక్కువగా చూపుతోంది. అలాగే ఒక సంవత్సరంలో ఒక పిల్లల్లో దీని తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముందు జలుబు దగ్గు రాను రాను జ్వరం తీవ్రత పెరగడం దీని ద్వారా వీరిలో ఇమ్యూనిటీ పవర్ తగ్గి వైరస్ బారిన పడడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది..**

నిజానికి కరోనా వైరస్ హ్యూమన్ మేట వైరస్ ఇలాంటి వైరస్లు ఏవైనా రూపాంతరం చెందుతూ ఉంటాయి ఎప్పటికప్పుడు వాటి రూపురేఖలు మార్చుకొని ప్రమాదకరంగా మారుతూ ఉంటాయి కాబట్టి వీటిని నియంత్రించడానికి ఎలాంటి పరిశోధనలు ఇప్పటివరకు లేకపోయినా భవిష్యత్తులో పరిశోధనలు జరిగి మంచి టీకా వచ్చే అవకాశం ఉంది... అలాగే కరోనా చైనాలో పుట్టిన హ్యూమన్ మెటల్ వైరస్ కూడా ఇదే చైనాలో పుట్టడం ఇప్పుడు ఒకరకంగా భయాందోళనకు గురిచేస్తుంది...

ఇక గతంలో కరోనా వ్యాపించడానికి కొన్ని కారణాలు ప్రధానంగా మనం చెప్పుకోవచ్చు.. కథలు చైనాలో కరోనా పుట్టిన తర్వాత వెంటనే చెప్పలేకపోవడం దాని పర్యవసానం హెచ్చుగా పెరిగిపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. అలాగే నావెల్ వైరస్ అంటే దీనిపై అంతగా అవగాహన లేకపోవడం ఒక ప్రమాదకరం అయితే మరొకటి ఎలా అరికట్టాలో తెలియకపోవడం రెండవ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇక వ్యాధి ప్రబలిన తర్వాత సమగ్ర అవగాహన లేకపోవడం వల్ల హ్యూమన్ మేటర్ వైరస్ కూడా అంతగా ప్రభలే అవకాశం తక్కువగా ఉండకపోవచ్చు. దీన్ని కోవిడ్ తో పోల్చడం సమంజసం కాదు... ఎందుకంటే మనకి ఇది తొందరలోనే తెలిసిపోయింది కాబట్టి దీనిపై ఎలాంటి జాగ్రత్తలు అంటే స్వీయ నియంత్రణ తీసుకోవాలో ఇప్పటికే ఆయా మీడియా సామాజిక బాధ్యత కలిగిన అన్ని చానళ్లు ఇప్పటికే ప్రచారాన్ని కొనసాగించాయి...

ఇక పాఠశాల ఆవరణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది..

కరుణ విషయంలో మన జీవితంలో ఎన్నో జాగ్రత్తలు నేర్పింది ఇది మనందరికీ తెలుసు. అలాగే హ్యూమన్ మేట వైరస్ ఇది కూడా దాదాపు అదే గుణం కలిగి ఉంటుంది కాబట్టి మనం పాఠశాల లో చదివే చిన్నపిల్లల విషయంలో కచ్చితంగా అని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. జలుబు జ్వరం వస్తే వారం పది రోజులు సెలవులు ప్రకటించాలి. అలాగే దగ్గు జ్వరం ఉంటే అలాంటి పిల్లలకు ఆన్లైన్లో వారి చదువు పాడవకుండా క్లాస్సెస్ నన్ను నడిపించాలి. కచ్చితంగా మాస్క్ పెట్టుకునేలా అవగాహన కార్యక్రమాలు పెంచాలి. 20 సెకండ్లకు ఓసారి సబ్బుతో చేతులను కడుక్కోవడం ఇలాంటి ఎన్నో జాగ్రత్తలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు ఇంట్లో తల్లిదండ్రులు కూడా కనీస అవగాహన చేసే కట్టడి కార్యక్రమాలను చేయాలి.

**హెచ్ఎం పీవీ వైరస్కు కరోనా వైరస్ కు ఏమైనా తేడా ఉందా అని ఆలోచిస్తే...**

**ఈ రెండు వైరస్లకు పెద్దగా తేడా ఏమీ లేదు వీటికి వ్యాక్సిన్ కూడా ఇప్పటివరకు అందలేదు. ఎక్కువగా రూపం అందరం చెందే ఇలాంటి వైరస్లు డిసెంబర్ జనవరిలో ఎక్కువగా తమ ప్రతాపాన్ని చూపిస్తాయి. ప్రతి సంవత్సరం ప్రపంచంలోనే అన్ని దేశాల్లో వయస్సుతో నిమిత్తం లేకుండా హెచ్ ఎం పి వి వైరస్ నియంత్రణ కోసం "ఆర్ఎస్ వి"వైరస్ కూడా మన దేశంలో ఉంది.. ఆర్ ఎస్ బి ఈ వైరస్ డిసెంబర్ జరగని ఈ నెలలో చిన్నపిల్లలకు అంటే రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా తమ ప్రతిపాన్ని చూపిస్తాయి. ఇలాంటి వ్యాక్సిన్ లకు ఇప్పటివరకు వ్యాక్సిన్ లేదు ప్రయోగాలు జరుగుతూ ఉన్నాయి. హ్యూమన్ మెటా వైరస్ ఎక్కువగా వృద్ధుల్లో ఉంటుంది కాబట్టి వారికి కిడ్నీ ప్రాబ్లం ఉన్నవాళ్లకి షుగర్ వ్యాధి ఉన్నవాళ్లకి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.**



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

**వైరస్ నుంచి ఎలా మనల్ని మనం రక్షించుకోవాలి అని ఆలోచిస్తే...**

ఇంతవరకు ఎలాంటి పరీక్షలు కూడా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేసే పరీక్షలు కూడా మనదేశంలో లేవు. కేవలం ఆర్టిపిసి చేయించుకోవడం ద్వారా మనం ఆరోగ్యాన్ని కొంత కాపాడుకోవచ్చు. కేంద్రీయ రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ఒక ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటే బాగుంటుంది. ఇప్పటి వరకు మనదేశంలో ఆర్టిపిసి ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంది. ఇలాంటి వైరస్లు ఎన్ని వచ్చినా మనల్ని ఏమీ చేయలేవని ఒక గుండె ధైర్యం ఉండాలి. అలాగే మనలో ఇమ్యూనిటీ పవర్ పెంచుకునే విధంగా సరైన ఆహారాన్ని స్వీయ నియంత్రణ తీసుకోవడం ద్వారానే ఎలాంటి వైరస్ వచ్చిన మనం ఎదిరించే శక్తి మన శరీరంలో దాగి ఉండేలా తాజా ఆహారం తీసుకుంటూ బలమైన ఆహారాన్ని భుజిస్తూ ఉండాలి... ఎక్కువగా గుంపులు గుంపులుగా ఉండకుండా చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుక్కుంటూ మాస్కుని ధరిస్తూ కచ్చితంగా స్వీయ నియంత్రణ ఆరోగ్య సూత్రాన్ని పాటించుకోవాలి..

## టీటీడీ క్షమాపణలు చెప్పాల్సిందే..

కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యల వీడియో ద్వారా తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ పరిశీలించారు. గొల్లప్రోలులో నూతనంగా నిర్మించిన తహసీల్దారు కార్యాలయం, చేబ్రోలు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల, తాటిపర్తి గ్రామంలో మంచినీటి పైపులైన్లను, గొల్లప్రోలు పట్టణంలో యుపీహెచ్ సీ భవనం ప్రారంభించారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోనే ప్లీనరీ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పిఠాపురం పరిసర ప్రాంతాల్లో స్థల పరిశీలన చేశారు. మార్చి 12, 13, 14 తేదీల్లో జరిగే ప్లీనరీకి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రానున్నారు. ప్లీనరీ అనువుగా ఉండే విధంగా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ ఆదేశించారని పార్టీ నాయకులు చెబుతున్నారు. సభకు వచ్చే పార్టీ శ్రేణులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో పలు స్థలాలను పరిశీలించారు. చేబ్రోలులోని పవన్ నివాసం నుంచి చిత్రాడ శివారు ఎస్బీ వెంచర్స్ వరకూ హైవే పక్క ఉన్న పలు ప్రాంతాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి విడిది, పార్టీ కార్యకర్తలు ఉండేందుకు తగిన ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్సీ హరిప్రసాద్‌తోపాటు, ప్లీనరీ నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పిఠాపురం ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకులు, జనసైనికులు ఈ ఏర్పాట్లలో ఉన్నారు.

## అద్భుతాలు చేసే వారు మాతో రండి

■ పారిశ్రామికవేత్తలకు రేవంత్ పిలుపు

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 10:

పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కలిసి కంపెనీలు ముందుకు వస్తే అద్భుతాలు చేయవచ్చన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా చేయడమే తమ లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెప్పుకొచ్చారు.శుక్రవారం హైటెక్ సిటీలో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఈవీ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టామన్నారు. ఆయా వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు ట్యాక్స్ తొలగించామని వివరించారు.హైదరాబాద్ సిటీని వరదలు లేని నగరంగా తీర్చి దిద్దాలన్నదే తమ ఆలోచనగా చెప్పుకొచ్చారు ముఖ్యమంత్రి. కాలుష్య కారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామని తెలిపారు.మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తూ రోడ్డు, రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు సీఎం. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామన్నారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అవుటర్ రింగ్ రోడ్డురీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని గుర్తు చేశారు.అభివృద్ధితోపాటు ఇక్కడ యువతకు ఉపాది కల్పించాలన్నది తమ ఉద్దేశంగా చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో ప్రతి ఏడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టా పట్టుకుని బయటకు వస్తున్నారని, వారిలో ఎక్కువ మంది స్కిల్ ఉండలేదన్నారు. టాటా గ్రూప్‌తో కలిసి రూ. 2400 కోట్లతో రాష్ట్రంలో ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని గుర్తు చేశారు.ఐఎస్‌బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించామని గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలన్నారు.అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రానున్న 50 ఏళ్ల కోసం ప్రణాళికలు రచిస్తున్నామని తెలియజేశారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చని, మా ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని వివరించారు సీఎం రేవంత్. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. వారితో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించు కునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, గ్రామీణ మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.



# గ్రూప్-4 అభ్యర్థుల వినతి..

# రేవంత్ సార్ మా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వండి

**జయభేరి, హైదరాబాద్ :**




గ్రూప్4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఇంకా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చి 45 రోజులు గడుస్తున్న విధుల్లోకి తీసుకోవట్లేదంటూ TMRIES శాఖకు చెందిన 191మంది ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. తెలంగాణ గ్రూప్4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇచ్చిన రేవంత్ సర్కార్ ఇంకా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్మెంట్ ఆర్డర్లు తీస్కొని 45 రోజులు గడుస్తున్న తమను విధుల్లోకి తీసుకోవట్లేదని వాపోతున్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ (TMREIS) సంస్థ జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రూప్4లో 99 డిపార్ట్మెంట్స్ ఉండగా 98 శాఖలకు పోస్టింగ్స్ అండ్ ఆర్డర్లు ఇచ్చారు. కానీ TMRIES శాఖకు చెందిన అభ్యర్థులకు ఇంకా కౌన్సెలింగ్ నిర్వహించలేదు. దీంతో తమ పరిస్థితి ఏమిటని? ఇంకెప్పుడు ఉద్యోగాలు కేటాయిస్తారంటూ ప్రజాభవన్‌లో ప్రజావాణికి అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 2024 డిసెంబర్ 4న పెద్దపల్లిలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వీరందరికీ నియామక పత్రాలు అందించారు. కానీ ఇంతవరకు విధుల్లోకి తీసుకోకపోవడంతో శుక్రవారం ప్రజా భవన్‌కు తరలివచ్చిన 191 అభ్యర్థులు వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. తామంతా ఒక నెల జీతం కోల్పోవడం జరిగిందని, కారణాలు ఏమైనా తొందరగా క్లియర్ చేసి కొత్తగా TGPSC నుంచి రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్‌స్‌ను విధుల్లోకి తీసుకోవాలని మైనారిటీ మంత్రికి విన్నవించారు. అయితే దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకోగా ఎప్పుడు విధుల్లోకి తీసుకుంటామనేది స్పష్టం చేయలేకపోయారని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఈ శాఖలో 191 మంది అర్హత సాధించిన అభ్యర్థులున్నామని, ఆయా జిల్లాల వారీగా వీరికి త్వరగా కౌన్సెలింగ్ జరిపి పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



## బీటి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టిపిసి చౌరస్తా వద్ద నుండి మోడీ రోడ్డు వరకు వేస్తున్న తుది దశ బీటి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శుక్రవారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టిపిసి చౌరస్తా వద్ద నుండి మోడీ రోడ్డు వరకు వేస్తున్న తుది దశ బీటి రోడ్డు పనులను పరిశీలించరు అంచనా వ్యయంసాధారణ నిధులు 30 లక్షలు స్పెషల్ డెవలమెంట్ ఫండ్ 30 లక్షలు దాదాపూ 60 లక్షల నిర్మిస్తున్న బీటీ రోడ్డు అతి త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వర్క్ ఇన్స్పెక్టర్ చైతన్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



నేడు 11 మధ్యాన్నం 2 గంటలకు సైదాపూర్ మండలంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పర్యటిస్తున్నారు. మధ్యాన్నం 2 గంటలకు దుద్దెనపల్లి గ్రామంలో ని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. 2.30 గంటలకు వెన్నంపల్లి సింగిల్ విండో నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. కావున మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ, అనుబంధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలనీ కోరడం జరుగుతుంది.

**జయభేరి, సైదాపూర్**

## బ్యాంక్ ఉద్యోగిని ఆత్మహత్య

**జయభేరి, హైదరాబాద్:**

బాచుపల్లి పి.యస్ పరిధిలో విధి నిర్వహణలో పని ఒత్తిడికి తాళలేని ఓ బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం పాల్పడింది. బాచుపల్లి కేఆర్సీఆర్ కాలనీలోని ఎం.ఎస్. రెసిడెన్సీలో ఉంటున్న భర్త ఐటీ ఉద్యోగి, సత్య లావణ్య బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సహాయ మేనేజర్. కొన్నాళ్లుగా బ్యాంకులో పని ఒత్తిడి ఉన్నట్లు ఆమె బంధుమిత్రుల వద్ద వాపోయిందని సమాచారం.. సంక్రాంతికి శుక్రవారం సొంతూరుకు వెళ్లడానికి సన్నాహాలు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం బ్యాంకులో ఉన్నతాధికారులకు చెప్పి ఇంటికి వెళ్లిన ఆమె నేరుగా అపార్ట్మెంట్ టెర్రస్ పైకి వెళ్లి కిందకు దూకారు. తీవ్ర గాయాలపాలైన ఆమెను స్థానికులు ఎస్ఎల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయుందని వైద్యులు తెలిపారు. ప్రాధమిక దర్యాప్తు లో ఏపీలోని పిఠాపురానికి చెందిన కోట సత్యలావణ్య(32)కు అదే ప్రాంతానికి చెందిన బత్తుల వీరమోహన్ ఐదేళ్ల క్రితం వివాహమైంది. బాచుపల్లి పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి ప్రాజెక్టులకు ఏకగ్రీవంగా ఆమోదం

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ హాల్‌లో జరిగింది. ఇందులో 32 అంశాలపై చర్చించబడింది. కౌన్సిల్ లో 35 కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

సమావేశంలోని ముఖ్యాంశాలు: 1. 10.8 కోట్ల నిధులతో స్ట్రామ్ వాటర్ పైప్ పనులు ఆమోదం. 2. ప్రతి నెల 10 లక్షల నిధులు మంచి త్రాగునీటి సరఫరా మరమత్తులు మరియు ఖర్చుల కోసం కేటాయింపు. 3. 50 లక్షల రూపాయల నిధులతో వీధి దీపాలు, ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపు. ఈ సమావేశంలో మేయర్ అమర్ సింగ్, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పునరుద్ధరణ వంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్పొరేటర్లు ప్రజల మధ్య ఉండి, వారి డివిజన్‌ల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని సూచించారు. మేయర్ అమర్ సింగ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి దిశగా మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని, సమగ్ర ప్రణాళికలతో పీర్జాదిగూడ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ త్రిలేశ్వర్ రావు, డిఈ సాయినాథ్ గౌడ్, మేనేజర్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాం

- విద్య వాలంటరీ సాలరీ అందించిన దొంతిరి హరి శంకర్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**



ఇక్కర్తి గ్రామ అభివృద్ధి ప్రధాత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తమ స్వగ్రామాన్ని అన్నిరంగాలలో ముందు ఉంచి విద్యారంగాన్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యా అందించడానికి 10వ తరగతి విద్యార్థులచె ముచ్చటుస్తూ, చక్కగా చదువుకోవాలని మీకు అవసరమైన అన్నిరకాల వసతులు సమాకురుస్తానని, 10వ తరగతి లో మంచి గ్రేడ్ తెచ్చుకొని ఉపాధ్యయులకు, తల్లితండ్రులకు, ఊరికి మంచిపేరు తేవాలని తెలిపారు.

ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ, విద్యవాలంటరిలను కొనసాగిస్తానని తన పుట్టిన ఊరి ఋణం తీర్చుకోవడానికి నాకు ఒక గొప్ప అవకాశంగా భవిస్తున్నని తెలిపారు..



అదే విధంగా పాఠశాలలో విద్యా వాలంటీర్ కు సాలరీని ప్రధానోపాధ్యాయులు సమక్షంలో అందించారు. అనంతరం గ్రామ వాస్తవ్యులు కోరుటూరి బాలరాజు అనారోగ్యంతో బాధపడటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచార్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత "చైనా మాంజా"ను విక్రయించిన.. వినియోగించిన కఠిన చర్యలు

- సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి

**జయభేరి, సైదాపూర్ :**




నిషేధించిన చైనా మాంజాను విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని సైదాపూర్ ఎస్సై తిరుపతి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజా వలన మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. గాలిపటాలు ఎగిరేసే వ్యక్తులు కూడా ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ చైనా మాంజా ను విక్రయించిన, రవాణా చేసినా, కొనుగోలు చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.



## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

**జయభేరి, ఉప్పల్ :**

వైకుంఠ ఏకాదశి సదర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. రామాంతపూర్ డివిజన్ వైకుంఠ ఏకాదశి సదర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావుతో కలిసి ఇంద్రానగర్ శ్రీ రమాసహితా సత్యనారయణ స్వామీ అలయంలో, గొఖలే నగర్ వేంకటేశ్వర స్వామీ అలయాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సురం శంకర్, చాంద్ పాషా, వెంపటి శ్రీను, ఆలే రమేష్, మద్దురి శ్రీనివాస్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రవి, గౌతమ్, జెసిబి రాజు, సురేష్, వంశీ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## స్వామి వివేకానంద 163వ జన్మదినోత్సవం

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

స్వామి వివేకనంద 163 జన్మదిన సందర్భంగా జడ్పి హెచ్ఎస్ సూరారం కాలనీ నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. అనంతరము విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడమైనది, ప్రధానోపాధ్యాయులు జావిద్ మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని ఆయన నడిచిన మార్గంలో నడవాలని చెప్పారు. సికోల రవీందర్ మాట్లాడుతూ.. వివేకానందుని ప్రతి సుత్తి జీవితానికి అనుమయం చేసుకొని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ.. యువతకు వివేకానందుడు స్పూర్తిదాయకం అని పుణ్యవతి మాట్లాడుతూ.. వివేకానందుని లాంటి యువకులు నేడు దేశానికి అవసరం. వారు నడిచిన మార్గము చూపిన బాట ఈనాటి యువతకు ఆదర్శం కావాలని చెప్పారు. హనుమంతరావు మాట్లాడుతూ.. స్వామి చికాగోలో సర్వమత సమ్మేళన గొప్పతనాన్ని వివరించారు.

## ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



**జయభేరి, ఉప్పల్ :**

ఆశ వర్కర్ల సమస్యల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. డాక్టర్ ఏ ఎస్ ఆర్ నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తమ డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తాలని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు ఆశా వర్కర్లవి న్యాయమైన డిమాండ్ అని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయండి

- జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్ BRS పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉప్పల్ సీత రామ చంద్ర స్వామి ఆలయంలో కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉప్పల్ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీరామ కాలనీలోని శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముషం శ్రీనివాస్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముషం, బాచుపల్లి నిరంజన్, జట్ట కిషోర్, శ్రీనివాసరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి దేవాలయ నిర్వాహకులు మొదలగుర పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన మహిళల కు బహుమతిగా చీరలను అందజేశారు. మండల స్థాయిలో గెలిచిన మహిళలు రేపు హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో జరిగే ముగ్గుల పోటీలో పాల్గొనాలని ఏపీఎం కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో దూలం మంజుల, ఎంపీడీఓ భూక్యా యాదగిరి, AMC దొంత సుధాకర్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ ప్రదీప్ మహిళలు పాల్గొన్నారు. 1) దయ్యాల మానస, వెంకటేశ్వర పల్లి, 2) భాష వేణి శిరీష గుండపల్లి, 3) మూల దివ్య, ఏ క్లాస్ పూర్, 4) బైరా రేణుక శ్రీ, వెనకేపల్లి, 5) కామని స్రవంతి, ఆరేపల్లి, మండలంలోని ముగ్గుల పోటీలో పాల్గొన్నవారు. 36 మందిలో ఐదుగురికి బహుమతులు చీరల పంపిణీ చేశారు.

## చెప్యాల వెంకట్ రెడ్డి కి సన్మానం

- బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెప్యాల వెంకట్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 10 :**

సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గజ్వేల్ పట్టణ చెప్యాల వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం తో ఈ పదవిని కట్టబెట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకుల అందరికీ, గజ్వేల్ పట్టణ బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్వామి, వెంకటేశ్ చారి, వెన్నెల స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు




**జయభేరి, వర్గల్ జనవరి 10 :**

విశ్వ భారతి హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సిద్ధిపేట జిల్లా వర్గల్ పట్టణ కేంద్రంలోనీ విశ్వ భారతి హై స్కూల్ లో విద్యార్థులు హరిదాసు,పల్లె పడచు, వేషధారణలతో అలరించారు. విద్యార్థులు రంగురంగుల గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.రైతులకు పంటలు చేతికొచ్చే కాలం ఇది సంపదను, ఆనందాన్ని కుటుంబంతో సమాజంతో పంచుకొని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయి అని అన్నారు. పండుగలలో ఆధ్యాత్మికతతో పాటు మానవ సంబంధాలు మన సంస్కృతి, సంప్రదాయాలు కలిసి ఉంటాయి. మనుషులు ప్రకృతి పట్ల కృతజ్ఞత ప్రేమను ప్రకటించే పండుగలో సంక్రాంతికి ప్రాధాన్యముందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం, అనంతచారి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు సద్వినిగం చేసుకోవాలి



**జయభేరి, గజ్వేల్, జనవరి 10 :**

ప్రభుత్వ దవాఖాన లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని గజ్వేల్ లోని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. అన్నపూర్ణ అన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని అన్నారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు నార్మల్ డెలివరీసు పాటు గర్భసంచి గడ్డలు, లాప్రోస్కోప్ ద్వార ఆపరేషన్లు, కంటి వైద్యం, ఎముకల ఆపరేషన్, చిన్న పిల్లల వైద్య సేవలు, ప్రతి శుక్రవారం స్త్రీలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రత్యేక వైద్య సేవలు (ఎన్ సి డి క్లినిక్) నిర్వహించబడునని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రి లో ఎలాంటి సమస్యలు ఉన్న మా ద్రుష్టికీ తీసుకురావాలని వారు అన్నారు. వీరితోపాటు డాక్టర్. సాయి కిరణ్, డాక్టర్ మంజుల పాల్గొన్నారు.

# వర్గల్ లో ముక్కోటి ఏకాదశి శోభ

- సతీసమేతులైన శ్రీ స్వామివారికి శాస్త్రవేత్తంగా విశేష అభిషేకాలు
- గోవింద నామస్మరణతో మార్మోగిన క్షేత్ర సముదాయం
- ఉత్తర ద్వారా దర్శనమిచ్చిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుడు
- ఘనంగా భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర కళ్యాణం

**జయభేరి, వర్గల్, జనవరి 10 :**





ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి వైభవం సంతరించుకుంది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోశ్చరణల మధ్య సతీసమేతులైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు, లక్ష తులసి అర్చన, శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. కాగా ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో క్షేత్రానికి శుక్రవారం తెల్లవారు జామునుండే తరలిరావడం కనిపించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా, స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారా దర్శన భాగ్యం కల్పించారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేయగా, ఆలయ సముదాయం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవ విజయవంతం కోసం ఏర్పాట్లు చేయగా, శ్రీ విద్యాధరి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ శనీశ్వర, శ్రీ చంద్రమౌళీశ్వర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్ర సముదాయంలో ధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు యాయవరం రాజశేఖర శర్మ, దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్ గుప్త, వెంకట్రాంరెడ్డి, శ్రీరాం రంగయ్య, గంగా శ్రీనివాస్ గుప్త, దోసపాటి లక్ష్మణరావు, ఆలయ నిర్మాణ దాత, వాసు గ్రూప్స్ చైర్మన్ బెజుగామ శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాలు కట్టుబాటులు గుర్తు చేయాలి

- ఘనంగా బచ్పన్ ప్లే స్కూల్ లో సంక్రాంతి ముగ్గుల సంబరాలు
- విద్యార్థుల తల్లులకు బహుమతులను అందజేసిన పాఠశాల డైరెక్టర్ సుధీర్ కుమార్

**జయభేరి, మేడ్చల్ :**



భవిష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుండేలా బచ్పన్ ప్లే స్కూల్ లో నిర్వహించిన సంక్రాంతి పండుగ ముగ్గుల కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేయడం ఆనందంగా ఉందని పాఠశాల డైరెక్టర్ సుధీర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని బచ్పన్ ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బచ్పన్ ప్లే స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లులు తమ పిల్లలతో కలిసి రంగు రంగుల ముగ్గులు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బచ్పన్ ప్లే స్కూల్ డైరెక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు వేసిన ముగ్గులను పరిశీలించి ఉత్తమ ముగ్గులు వేసిన ఐదుగురిని ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు.

# గుండ్ల పోచంపల్లి ప్రైమరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**జయభేరి, గుండ్ల పోచంపల్లి :**



గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రైమరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల హరివిల్లులను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడానికి మకర సంక్రమణ అని, దీనినే మకర సంక్రాంతి అంటారని పేర్కొన్నారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు జరుపుకునే పండుగని మొదటిరోజు భోగి అని భోగి మంటలతో జరుపుకుంటారని, రెండో రోజు మకర సంక్రాంతి అని మూడో రోజు కనుమ పండుగని, ఈరోజు పశువులను అందంగా అలంకరించి పండగను జరుపుకుంటారని, ప్రతిరోజు తమ ఇండ్ల ముంగిళ్ళకు రంగువల్లులు గొబ్బెమ్మలతో అలంకరిస్తారని హరిదాసు కీర్తనలతో ఆనందదాయకంగా పండగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యాయులు చిన్నమ్మ, శోభారాణి, స్నేహలత, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేని రుణమాఫీ ఎటుపాయే..!

- బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**జయభేరి, గజ్వేల్, జనవరి 10:**



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర పార్ట్ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మార్కంటి ఎగొండ, గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, పంజా బాలయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కి మెమోరాణం ఇవ్వడం జరిగింది. ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రకారం ఎటువంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ పూర్తి చేయాలి ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు చెల్లించాలి. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ మండల కిసాన్ మోర్చా పంజా బాలయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, మహిళా మెడ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు మంతూరి మమత, భక్తమాల మోర్చా జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయని సందీప్, మైస విజయ్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, కిసాన్ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు గుంటూరు రమేష్ , స్వరోజి, బీజేపీ నాయకులు బీనమైన ప్రభాకర్, బాలకోటి, గజ్వేల్ పట్టణ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాయి గౌడ్ అనిల్ బజరంగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అధ్యక్షుడిగా కావేరి శ్రీధర్ ముదిరాజ్

**జయభేరి, మేడ్చల్ :**

కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి స్థానం లభిస్తుందని మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కావేరి శ్రీధర్ ముదిరాజ్ ను విక్రమ్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ భాజపా పార్టీ అభివృద్ధి కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గత కొన్ని ఏళ్ళుగా భాజపా పార్టీ కోసం కావేరి శ్రీధర్ పని చేశారని గతంలో యువజన విభాగంలో జిల్లా జివెజైఎం అధికార ప్రతినిధి గా పనిచేసిన అనుభవం శ్రీధర్ కు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతీ, దొడ్ల మల్లికార్జున్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, రవీందర్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్ విక్రమ్, నవీన్, శ్రీకాంత్, భాను, నరేందర్, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజల్లో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**జయభేరి, పెద్దపల్లి :**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఎంపీ ప్రజల శ్రేయస్సు, పాడి పంటల సమృద్ధి, సుఖ సంతోషాల కోసం ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎంపీ శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పెద్దపల్లి ప్రజల ఆధ్యాత్మిక జీవనంలో ముఖ్యమైనదిగా వెలుగొందుతున్నాదన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పిల్లల్ని ఆదుకోండి సార్

- తనవంతు సాయం చేసిన ఎస్ఆర్ ఫౌండేషన్
- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్




**జయభేరి, గజ్వేల్, జనవరి 10 :**

అనాథలు, అభాగ్యులకు మానవత్వంతో ఆదుకొని తమ వంతు సహాయం చేస్తూ భవిష్యత్తు పై భరోసాను కల్పించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో తల్లి మరణించి తండ్రి మతిస్థిమితం కోల్పోయిన ముగ్గురు పిల్లలకు నిత్యావసర సరుకులు, బట్టలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం దర్శనం నాగమణి, నర్సింలు దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య భర్తలు రోజు వారి కూలీ చేసుకుంటూ బ్రతుకుతుండేవారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో నాగమణి అస్వస్థకు గురై ఆరు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరం. భర్త నర్సింలు మతిస్థిమితం కోల్పోయి భార్య అంత్యక్రియలు కూడా పాల్గొనకుండా ఎక్కడికో వెళ్లిపోయడు. గురువారమే గ్రామస్తులు ఇంటికి తీసుకొచ్చారు. అతనికి భార్య మరణించిన విషయం కూడా తెలియకపోవడం ఎంతో విషాదకరం. వీరిది పేదరిక కుటుంబం కావడంతో నాగమణి అంత్యక్రియలు గ్రామస్తులు చాందాలు వేసుకొని నిర్వహించారు. ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా సహాయం అందజేయడం జరిగిందని ఈ ముగ్గురు అబ్బాయిలను ఆదుకోవడానికి మానవతవాదులు, ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నె గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బాకి నర్సింలు, బాకీ బాలేష్, పిట్ల స్వామి, గ్రామస్తులు స్రవంతి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా విలువిద్య జట్టు ఎంపికలు

**జయభేరి, పరవాడ:**

జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి విలువిద్య పోటీలు సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా ముగిసాయి. రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో మెరుగైన ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశామని విశాఖపట్నం జిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. ఎంపిక అయ్యిన వారిని జిల్లా అర్చరీ సంఘ ఉప అధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి పి. భాస్కర్ లు అభినందనలు తెలిపారు. ఈ పోటీలను చక్కగా నిర్వహింహించిన కోచ్ లు కె. గోవింద్, శివకుమార్ లను జిల్లా ఆర్చరి అధ్యక్షులు పి. సూర్య నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు.

# సొంత ఖర్చులుతో పెయింటింగ్స్ వెయ్యిస్తున్న దాతలు



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతి సమ్మంగిపాలెం గ్రామానికి చెందిన కణితి శివ(ఆల్ టెక్ పుట్టి పెయింటర్) మరియు వెంకట్ మిత్రులు ఇద్దరూ కలిసి సీత రాములు పై ఉన్న తమ భక్తితో వాడచీపురుపల్లి సీతారాములు వారి ఆలయానికి గత మూడు సంవత్సరాలు నుంచి వారి సొంత ఖర్చులతో పెయింటింగ్స్ వెయ్యిస్తూ ఆలయాన్ని సుందరంగా ఉంచడంలో తమ భక్తిని చూపిస్తూ శ్రీరాముని ఆలయం పై ప్రితిని చాటుకొంటున్నారు. ఈ మేరకు దైవ భక్తితో సేవా భావంతో శ్రీ సీతారాములవారి ఆలయానికి పెయింటింగ్ వెయ్యిస్తున్న కణితి శివ, వెంకట్ను వాడ చీపురుపల్లి పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అభినందనలు తెలిపుతూ ఆ శ్రీరాముని ఆసిస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరుకొన్నారు. గ్రామంలో రామలయాన్ని మరింత అభివృద్ధి చెయ్యడానికి ప్రజలు అందరూ తమ వంతు సహాయం అందిస్తూ ముందుకు రావాలని రామ భక్తులు అందరూ ఆశిస్తున్నారు.

# స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



**జయభేరి, పరవాడ:**

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పరవాడ మండలం వెన్నలపాలెం గ్రామంలో మండల సచివాలయ, పంచాయతీ సిబ్బంది ద్వారా ఈ కార్యక్రమంను నిర్వహించారు. స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత నినాదంతో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవడమే ప్రతిజ్ఞ చేయాలనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే అవకాశం స్వచ్ఛభారత్ దివస్ ద్వారా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెన్నల సన్యాసిరావు, మండల పంచాయతీల అధికారులు, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని

- యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ:**

రాంకీ ఎస్ ఈ జెడ్ అలివేరా హెల్త్ యానిమల్ లిమిటెడ్ పరిశ్రమలో బుధవారం పరిశ్రమలో పనిచేస్తున్న సందర్భంలో జిహాన్ ఆన్సర్ 21 హెల్పర్ పొట్టపై డయామిథైల్ సల్ఫేడ్ రసాయం పడడం వలన పొట్టపై భారీ పొక్కులు ఏర్పడ్డాయి ఈ కార్మికున్ని అగనంపూడి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య నిమిత్తం జాయిన్ చేశారు. విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచడం మా పరిశ్రమ కాదు అని బకాయించడం నిర్లక్ష్యం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ గానీ, పోలీస్ శాఖ గాని, రెవెన్యూ కి గాని తెలియచేయకుండా గోప్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ కార్మికుడికి ఈ ఎస్ ఐ, పి ఎఫ్ అమలు చేస్తున్నారా లేదా వలస కార్మికుల చట్టం అమలు చేస్తున్నారా లేదా అనే విషయాలపై అధికారులు విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు.




# ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాలి

- పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వి
- సెలవుల సమయంలో మహిళా టీచర్లను, ఉపాధ్యాయులను స్కూలుకు హాజరు కావాలని ఆదేశిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

**జయభేరి, టేకులపల్లి :**

ఇల్లందుసంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఖాతారు చేయకుండా తమ ఇష్టానుసారంగా సెలవులు ప్రకటించుకొని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని పిడియస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ప్రకటించి ప్రైవేట్ ఉపాధ్యాయులను స్కూలుకు హాజరుకావాలని లేకుంటే మీ జీతభత్యాలలో కోత విధించడం జరుగుతుందని ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేసి సెలవుల సమయంలో కూడా విద్యాసంస్థలలో ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులను స్కూలుకు హాజరు కావాలనే ఆంక్షలతో మహిళా టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఎందుకంటే విద్యార్థులకు సెలవులు ఇవ్వడంతో వారి పిల్లలు ఇంటి దగ్గర ఉండి మహిళా ఉపాధ్యాయులు స్కూలుకు హాజరు కావడంతో వారు చిన్న పిల్లలు కావడం, ఒంటరిగా ఇంటిదగ్గర ఉండడం వారిని చూసుకునేవారు ఎవరు లేక వారికి ఏం జరుగుతుందో తెలియని భయాందోళనతో మహిళా ఉపాధ్యాయునీలు భయం భయంతో పాఠశాలకు హాజరవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరించినా జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నామమాత్రంగా తమ విధులు నిర్వహిస్తున్నారంటే అధికారులకి, యాజమాన్యాలకు మధ్య ఎలాంటి ఒప్పందాలు లేకపోలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు అన్నారు. ఇంత నిర్భయంగా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విద్యార్థులకు ఆటంకంతో పాటు ఉపాధ్యాయులను సైతం ఇబ్బందులకు గురి చేసే వారి వైఖరి పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు నోరు మెదపటం లేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అనుసరించే విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ అన్నారు.

# 250 కేజీల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాదీనం

- ముగ్గురిపై కేసు నమోదు..

**జయభేరి, జోగులాంబ:**

గద్వాల పట్టణం గంజిపేట లోని సితార ఇండస్ట్రీస్ లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ బయటపడింది. ఎస్సై కళ్యాణ్ కుమార్ బృందం తనిఖీలుచేసి 100 కేజీల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, రసాయానాలు స్వాదీనం చేసుకుంది. అమీర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసారు. హైదారాబాద్ కాటేదాన్ నుంచి గద్వాలకి బొలెరో వాహనంలో తెచ్చిన 150 కేజీల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాదీనం మరో ఇద్దరిపై కేసు నమోదు చేసారు.

# పెదతాడి కోలాట భజన బృందం

## కళాకారులకు రామ్ కి ఫౌండేషన్ భజన సామాగ్రి వితరణ

**జయభేరి, పరవాడ:**




పరవాడ విశాఖ ఫార్మసిటీ హాల్లో జరిగిన సంక్రాంతి సంబరాల సందర్భంగా రామ్ కి ఫౌండేషన్ వారు పెదతాడి గ్రామంలోని కోలాటం కళాకారులకు చీరలు, కోలాటం కర్రలు మరియు భజన బృందానికి సౌండ్ బాక్స్, యమహా మ్యూజిక్ సిస్టం, డోలక్ మరియు భజన తాళాలను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరంలో పాల్గొన్న కళాకారులను ఉద్దేశించి విశాఖ ఫార్మసిటీ మెనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.పి లాల్ కృష్ణ మాట్లాడుతూ భారతీయ కళలు మరుగుపడుతున్న ఈ రోజుల్లో తాడి గ్రామస్తులు ప్రాచీన కలలైన భజన మరియు కోలాటం నృత్యాలను సాధన చేసి ప్రదర్శించటం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఏ దేశమైతే భాషని సంస్కృతిని మరిచిపోతారు ఆ దేశం యొక్క ఉనికి ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సి ఓ ఓ) మోదుగుల వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తాడి కళాకారుల స్ఫూర్తితో మిగిలిన గ్రామాలకు కూడా ప్రాచీన కళలు సాధన చేసి ప్రాచీన కలలు మరుగున పడకుండా చూడాలని సూచించారు. చివరిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోలాటం కళాకారులకు చీరలు, సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డిప్యూటీ జనరల్ మేనేజర్ గిరిధర్ బక్షి , అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి. రాఘవరెడ్డి రామ్ కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే. శ్రీకాంత్, విశాఖ ఫార్మాసిటీ అధికారులు, రామ్ కి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**జయభేరి, పరవాడ:**



తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను సాంప్రదాయబద్ధంగా జరుపుకొన్నారు. చిన్నారులు హరిదాసు, గంగిరెద్దు వేషంలో ఆలరించగా మరికొంత మంది పశువులు, కోడి పుంజులు, పాలు పొంగే బొమ్మలతో ప్రాంగణంను అలంకరించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను మరిచి పోకూడదని ఇలాంటి పండగలలో ఆధ్యాత్మికతతో పాటు కుటుంబ విలువలు కూడా నిండి ఉంటాయని తెలిపారు. ఈ వేడుకలలో తెలుగు సంప్రదాయంలో హాజరైన ఉపాధ్యాయులు పల్లె వాతావరణం ఉట్టిపడేలా విద్యార్థులతో కలిసి మెలిసి సాంస్కృతిక అంశాలలో పాల్గొన్నారు. కార్యక్రమం ను నిర్వహించిన ఉపాధ్యాయులు పూజిత, వినీలా, లీలా లను పాఠశాల డైరెక్టర్ పి. ఉదయా నాగశ్రీ అభినందనలు తెలిపారు.




# నేడు ముగుల పోటీ కార్యక్రమం

- వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్

**జయభేరి, దేవరకొండ :**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణము లో ముగ్గుల పోటీ నిర్వహించబడును కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగలరని వాసవి క్లబ్ నీల సంజీవ్ కుమార్, లకుమారపు మల్లయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, కోశాధికారి ఇడుకుల పుల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేసినారు.





## వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరికీ ఉండాలి

**జయభేరి, కొండమల్లేపల్లి :**

ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం కొండమల్లెపల్లి మండలం పిల్య తండాలో కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులిసిరామ్ నాయక్, పిల్లి పరమేష్ యాదవ్, నేనావత్ శంకర్ నాయక్, రావుల వెంకటేశ్వర్లు, రమావత్ దిప్ల నాయక్, బషీర్, సురేష్, కృష్ణ, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకొండ:**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో చందంపేట మండలం యాపలబాయి తండా గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన యాపలబాయి తండాకు అడిగిన వెంటనే బస్సు ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి, అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మెరుగైన సేవలు అందించాలని కోరారు. డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ మాట్లాడుతూ.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం ఉంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ.. యాపలబాయి తండాకు ఉదయం 9 గంటలకు, మరియు సాయంత్రం 6 గంటలకు దేవరకొండ నుంచి చిత్రియాల, రేకులగడ్డ, తదితర గ్రామాల మీదుగా నడుస్తుందని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గొన్న కళాశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**జయభేరి, పరవాడ :**

స్థానిక కొన్న కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రంగోలి, బోగీ మంటలు, గాలిపటం పోటీ, పొంగలి తయారీ, తీన్మార్, డీజే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులందరూ అత్యంత ఆనంద ఉత్సహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఈ సంక్రాంతి సకల శుభాలను, ఆనందాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## నకిలీ డాక్టర్ మాములుగా లేదుగా..

**జయభేరి, అదిలాబాద్, జనవరి 10:**

ఎంబీబీఎస్ అని రాసుకున్నంత మాత్రాన డాక్టర్లు కారు. కామారెడ్డి జిల్లాలో ఇట్టాంటి వ్యవహారమే వ్యవహారం కలకలం రేపింది. షైన్ స్టార్ హాస్పిటల్‌లో తనిఖీలు చేస్తే ఫేక్ డాక్టర్ దగాపర్వం బయటపడింది. మందమర్రి మండలం రామకృష్ణ పూర్‌కు చెందిన రవీందర్... ఫేక్ డాక్టర్ సర్టిఫికెట్‌తో పెద్ద కథే నడిపాడు. డిగ్రీ ఫెయిల్.. కానీ ఎంబీబీఎస్ పూర్తి చేసినట్టు కటింగ్ ఇస్తూ ఎందర్నో బురిడీ కొట్టించాడు. రవీందర్ అనే రియల్ డాక్టర్ సర్టిఫికెట్లను డూప్లికేటు చేశాడు. అతని ఫోటో వున్న తన ఫోటో అతికించాడు. గాంధీ ఆస్పత్రిలో పనిచేసినట్టు బాగా కవర్ చేశాడు. హాస్పిటల్ యాజమాన్యాలను బురిడీ కొట్టించి గత మూడేళ్లుగా ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో పనిచేశాడు. దొరికితే దొంగ దొరకనంత వరకు దర్జాగా డాక్టర్ బాబుగా కటింగ్ ఇచ్చాడు. ఇతను రాసిన ప్రిస్కిప్షన్ చూసి... సమ్ థింగ్ ఈజ్ రాంగ్ అని పసిగట్టిన ఓ వ్యక్తి.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంకేం అతను పనిచేస్తున్న హాస్పిటల్‌కు వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేస్తే అసలు సంగతి బయటపడింది.దొరకనంత వరకు డాక్టర్‌బాబుగా దర్జా వెలగబెట్టిన ముల్కల రవీందర్.. కామారెడ్డి ఖాకీలకు అడ్డంగా బుక్కయ్యాడు. ఎంబీబీఎస్ చదవకుండా డాక్టర్‌గా ఎలా మేనేజ్ చేశాడు. ఆరా తీస్తే నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయి. తనిఖీ చేస్తే ఫేక్ ఆధార్ కార్డు, మరికొన్ని ఫేక్ సర్టిఫికెట్స్ దొరికాయి. అతని దగ్గరి నుంచి సెల్ ఫోన్, ల్యాప్ ట్యాప్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇతనొక్కడే.. ఇతనితో దంటగట్టిన ఇలాంటి బాపతుగాళ్లు ఇంకా వున్నారా? అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు కామారెడ్డి పోలీసులు.

# కేటీఆర్.. మీరేమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా

- సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి అడ్డగోలుగా మాట్లాడతవా
- కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏంది?
- అయినా కాంగ్రెస్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు,
- కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే
- రేవంత్ ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోవడం వెనుక ఆంతర్యమేంటి?
- ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను కేసీఆర్ కుటుంబ అవినీతిపై రాజీలేని పోరు కొనసాగిస్తామని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్



**జయభేరి, కరీంనగర్ :**

ఈ ఫార్ములా రేస్ స్కాంలో మాజీమంత్రి కేటీఆర్ వ్యవహారిస్తున్న తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ''కేసీఆర్ కొడుకేమైనా దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడా? ఆయన జైలుకు వెళితే బీఆర్ఎస్ నాయకులు గొడవ చేయడానికి? కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనంగా విడుదల చేయాల్సిన అవసరమేముంది? పైగా సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టి నాయుడు, సన్నాసిగాడు అని తిడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?''అని ప్రశ్నించారు. కేటీఆర్ తిడుతున్నా సీఎం పట్టించుకోకుండా విచారణ పేరుతో అరెస్ట్ చేయకుండా జాప్యం చేస్తున్నారంటే తనకు అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానమొస్తుందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన స్కాంలు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను ఎండగట్టడంతోపాటు కేసీఆర్ కుటుంబ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఫార్ములా రేస్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఏమన్నారంటే.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ ఒక్కటేనా? అనే అనుమానం వస్తోంది.

సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టి నాయుడు, సన్నాసి అని తిడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వీళ్ల మధ్య ఏమైనా లోపాయికారీ ఒప్పందం జరిగిందా? ఈ పార్ములా సహా అనేక అవినీతి ఆరోపణలున్నా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? పైగా అడ్డగోలుగా మాట్లాడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

పైగా అరెస్ట్ చేస్తే బీఆర్ఎస్ నేతలు గొడవ చేయాలనుకుంటున్నారు. నేనడుగుతున్నా. కేటీఆర్ ఏమైనా దేశం కోసం కొట్లాడిన స్వాతంత్ర్య సమరయోధుడదా? ప్రజా సమస్యలపై పోరాడినోడా? కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డోడు. కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు నిధులు విడుదల చేయడానికి అంత ఆత్రం ఎందుకు?

ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఎట్లా రిలీజ్ చేసిండు? తప్పు చేసి కప్పి పుచ్చుకోవడానికి 700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామా లాడుతున్నరు? నీకు దమ్ముంటే 700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పు. ఆ లాభం వచ్చిన సొమ్ము యాడ ఉందో ప్రజల ముందుంచు నేను అడుగుతున్నా. ఈఫార్ములా కేసులో కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు చెల్లించాల్సిన అవసరం ఏముంది? ఫీజు రీయంబర్స్ రాక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతుంటే ఈఫార్ములాపై చూపిన ఆత్రం విద్యార్థులపై ఎందుకు చూపలేదు? ఆరోగ్యశ్రీ నిధుల విడుదలపై ఎందుకు చూపడం లేదు?

కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే. ఎందుకంటే బామ్మర్ది ఫాంహౌజ్ కేసులో డ్రగ్స్ తో దొరికినా హడావుడి చేసి చివరకు లొట్టపీసు వ్యవహారం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, కాళేశ్వరం, ధరణి భూముల వ్యవహారంపైనా హడావుడి చేసి చివరకు లొట్టపీసు వ్యవహారం చేశారు. ఎందుకంటే కేసీఆర్ కాంగ్రెస్ నుండి వచ్చినోడే. కాంగ్రెస్ కథలన్నీ తెలుసు. ఏదైమైనా స్కాం తెరమీదకు రాంగనే ఢిల్లీకి పోయి కప్పం కట్టి వస్తున్నడు. ఆ కేసులన్నీ లొట్టపీసు వ్యవహారంగా మారుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతాం ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ కుటుంబ బండారాన్ని పూర్తిగా ప్రజల ముందుంచి తీరుతాం. ఈ విషయంలో రాజీలేని పోరాటం చేస్తుంది. తిరుమల ఘటన దురదృష్టకరం. మనసును తీవ్రంగా కలిచి వేసింది. ఘటన కారణాలపై విచారణ జరుగుతోంది. బాధ్యులపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నా.

## వైకుంఠ ఏకాదశి పర్వదినానా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

- గ్రామ పురావీధిలలో ప్రతిమలు ఊరేగించిన గ్రామస్థులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామంలో శ్రీ రాములు వారి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వహకలు, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున 5.00 గంటలకు దేవాలయంలోని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనమిచ్చారు అని అర్చకులు తెలిపారు శ్రీరాములు వారి ప్రతిమలను గ్రామ పూర వీధిలలో ఊరేగింపుగా ఊరేగించారు. శ్రీ మహావిష్ణువు గరుడ వాహనురుడై మూడు కోట్ల మంది దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తారని, అందువల్ల ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి పేరు వచ్చిందని అర్చకులు వివరించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే సకల శుభాలు, చేకూరుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ మరిడిమాంబ భజన బృందం వారిచే గ్రామం రామాలయం వద్ద భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, పైల పోతు నాయుడు, వానపల్లి సూరిబాబు,వడిసిల అప్పలరాజు, నక్క బ్రహ్మాజీ, లాలం రామారావు, డాక్టర్ పైల సూరిబాబు, జంగల నాగేశ్వరరావు, సిరిపిల్లి రాజు, వాడపర్తి విశ్వేశ్వరరావు, సిసెట్టి పైడిరాజు, బొడ్డు అచ్చం నాయుడు, సిద్ధాంతి బద్రావతి, కంకటాల సత్యవతి, వానపల్లి అమ్మాజీ, కంకటాల వాణి, పోతల చిట్టమ్మ, మాతృమూర్తులు, పూజారులు, గురువులు పెద్దలు యువకులు భక్తులు అందరూ పాల్గొన్నారు.



## గోదావరి నీటిని విడుదల చేయలని డిమాండ్

**జయభేరి, గజ్వేల్, జనవరి 10 :**

మల్లన్న సాగర్ కెనాల్ నుండి హల్దీ వాగులోకి కొండపోచమ్మ సాగర్ కెనాల్ నుండి కుడవల్లి వాగులోకి, తుర్కపల్లి కెనాల్ లోకి వెంటనే గోదావరి జలాలను విడుదల చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు నారుమల్లు పోసుకొని సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని, మరి ఇతర పంటల వేసుకుని సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. సీజన్ ప్రారంభమై ఎన్నో రోజులైనప్పటికీ రైతులకు కాలువల ద్వారా నీటిని విడుదల చేయకరం చాలా దురదృష్టం అన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే కాలువల లోకి గోదావరి జలాలను పంపి రైతులకు సాగునీరు అందించాలని రైతుల పక్షాన వంటేరు ప్రతాపరెడ్డి కోరారు.గత కేసిఆర్ ప్రభుత్వం రైతులకు నారుమల్లు పోసుకున్న వెంటనే రైతులకు సకాలంలో తాగునీరు అందించిందని వంటేరు ప్రతాప్ రెడ్డికి తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వివరించి వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో వేలాదిమంది రైతులతో కలిసి కాలువలోకి సాగునీరును ఇప్పుతామని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.ఈ ప్రభుత్వానికి రైతు సమస్యలు పట్టవన్నారు.ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని తెలిపారు పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు అంతేకాకుండా ఎకరానికి 500 బోనస్ కూడా ఇవ్వలేదని తెలిపారు కనీసం గత కేసీఆర్ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థ కోసం మల్లన్న సార్ కొండపోచమ్మ సాగర్ల నిర్మాణం చేశారన్నారు, కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులపై కన్నెర చేస్తూ, రైతులు వేసుకున్న పంటలకు సాగునీరుని కూడా ఇవ్వరా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దేశానికి అన్నం పెట్టే రైతు పొలాలకు సాగర్లలో పుష్కలంగా నీళ్లు ఉన్న సాగునీలను అందించకపోవడం చాలా బాధాకరమన్నారు.

## టార్గెట్ కేసీఆర్.. రేవంత్ వ్యూహాం అదేనా..?

**జయభేరి, హైదరాబాద్, జనవరి 10:**



తెలంగాణలో ఎన్నికలు ముగిసి ఏడాది గడిచినా.. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ఆగడం లేదు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కమిషన్ వేవారు. తర్వాత విద్యుత్ కొనుగోలు ఒప్పందంపైనా విచారణ కమిషన్‌ను నియమించారు. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసింది. వీటితో రేవంత్ సర్కార్ కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావును ఇరుకున పెట్టాలని భావిస్తోంది. అయితే ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రావడం లేదు. తాజాగా ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ విదేశీ సంస్థకు చెల్లించిన రూ.56 కోట్ల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అనేక ట్విస్టుల తర్వాత కేటీఆర్ విచారణకు హాజరయ్యారుఎన్నికలు జరిగి ఏడాది గడిచినా.. బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా ఎన్నికైన కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. రేవంత్ ముందు తాను ప్రతిపక్షంలో కూర్చోలేకనే రావడం లేదన్న వాదన ఉంది. గతంలో కాలు విరిగిందని సాకులు చెప్పిన గులాబీ నేతలు ఇప్పుడు కేసీఆర్ గైర్హాజర్‌పై నోరు మెదపడం లేదు. అసెంబ్లీలో కేటీఆర్, హరీశ్‌రావే అన్నీ చూసుకుంటున్నారు. అయితే సీఎంగా రేవంత్ ఉన్న నేపథ్యంలో ఆయన ఎదుట ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో కూర్చోవడం ఇష్టం లేకనే రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కేసీఆర్‌ను ఫామ్‌హౌస్ నుంచి బయటకు రప్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే ఈ ఫార్ములా కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి రంగం సిద్ధం చేసింది. మరోవైపు హరీశ్‌రావును కూడా కాళేశ్వరం కేసులో ఇరికించే అవకాశం ఉంది. ఈ చర్యలతో అయినా కేసీఆర్ బయటకు వస్తారని భావిస్తోంది.కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి తరచూ ప్రశ్నిస్తున్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సూచనలు తమకు అవసరమని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని, తెలంగాణ ప్రగతికి ఆయన తెలివి ఎందుకు ఉపయోగించడం లేదని నిలదీస్తున్నారు. మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ఇంటికి మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. స్వయంగా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఇక మాజీ ప్రధాని మన్‌మోహన్‌సింగ్‌కు నివాళులర్పించేందుకు ఏర్పాటు చేసిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కేసీఆర్‌కు స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. అయినా కేసీఆర్ ఫామహౌస్ దాటలేదు.కొడుకు కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది. హరీశ్‌రావును కూడా ఏదో ఒక కేసులో అరెస్టు చేయవచ్చన్న చర్చ జరుగుతోంది. అదే జరిగితే పార్టీ బాధ్యతలు ఎవరు చూస్తారన్న చర్చ ఇప్పుడు బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఇలాంటి తరుణంలోనే కేసీఆర్ కూతురు కవిత నేనున్నానంటూ మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలిగా ఉన్న కవిత పార్టీ బాధ్యతలు నిర్వహించడంపై పార్టీలోనే కొందరు విముఖంగా ఉన్నారు.

## హైడ్రా కూల్చివేతలు

**జయభేరి, హైదరాబాద్:**

నెక్నాంపూర్ లోని లేక్ వ్యూ విల్లాస్ లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. నెక్నాంపూర్ చెరువును కబ్జాదారులు కబ్జా చేసినట్లు గుర్తించారు. అక్రమంగా వెలసిన నిర్మాణాలను కూల్చివేసారు. గతంలో రెవెన్యూ, జీహెచ్ఎంసి అధికారులతో పాటు హెచ్ఎండిఏ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మూడుసార్లు కూల్చివేసినా యధావిధిగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. ఈ సారి హైడ్రా కమీషనర్ రంగనాథన్ ఆదేశాల మేరకు కూల్చివేతలు, భారీ పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగాయి. గురువారం నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిన్న చెరువును సందర్శించారు. 24 గంటల్లోనే యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది హైడ్రా.




# జిమ్‌లో గాయపడిన రష్మిక..

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.






# కుర్రాళ్లకు చెమటలు పట్టాల్సిందే..

హీరోయిన్స్ చాలా మంది ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్ లో ఉన్నారు. కొంతమంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. అలాగే మరికొంతమంది హీరోయిన్స్ మాత్రం వరుసగా సినిమాలు చేస్తున్న హిట్ రావు. కానీ ఈ అమ్మడి హిట్ పడ్డా కూడా అది ఈ చిన్నదాని ఖాతాలోకి రాలేదు. ఇప్పుడు ఎలాగైనా హిట్ కొట్టి తిరిగి ఫామ్ లోకి రావాలని చూస్తుంది. కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ క్లాస్ హిట్ అందుకుంది. సీనియర్ హీరోల సరసన నటించి మాస్ హిట్ అందుకుంది. కానీ అనుకున్నత గుర్తింపు.. ఆశించిన అవకాశాలు రాబట్టుకోలేకపోతుంది. ఆమె యంగ్ బ్యూటీ ప్రగ్య జైస్వాల్. మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. ఆతర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. కంచె సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# 'పుష్పకా బాప్'

## అంటూ తండ్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అల్లు అర్జున్..

పుష్ప 2 ఘటనతో అల్లు ఫ్యామిలీలో చికటి కమ్ముకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై అల్లు అర్జున్‌ని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చగా.. అతడికి 14 రోజు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది కోర్టు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించగా.. తెలంగాణ హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో బెయిల్ మీద బయటికి వచ్చాడు బన్నీ. అయితే రీసెంట్‌గా బెయిల్ గడువు కూడా ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అప్లయ్ చేసుకోగా.. నాంపల్లి కోర్టు బన్నీకి పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే ఈ ఘటనతో అటు టాలీవుడ్‌తో పాటు అల్లు ఫ్యామిలీని చాలా సైలెంట్ అయిపోయింది. అల్లు అర్జున్ బయటరు రాకుండా ఇంట్లోనే ఫ్యామిలీతో గడుపుతున్నాడు. అయితే చాలా రోజులు తర్వాత తన తండ్రి అల్లు అరవింద్ పుట్టినరోజు సందర్భంగా ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టాడు అల్లు అర్జున్. పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మా జీవితాల్ని ఇంత స్పెషల్‌గా మార్చినందుకు థాంక్యూ. ఇదంతా మీ వల్లే అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. దీనికి రెండు ఫోటోలను కూడా జత చేశాడు. ఇందులో ఒక కేకుకి పుష్పకి బాప్ బర్త్‌డే (పుష్ప తండ్రి బర్త్‌డే) అంటూ ప్రత్యేకంగా డిజైన్ చేసిన కేకుని అల్లు అరవింద్‌తో కట్ చేయించారు. కాగా ఈ ఫోటోలను మీరు చూసేయండి.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com